# డాక్టర్ రేవూరి అనంత పద్మనాభరావు అనువాద రచనలు

## సమగ్ర పరిశీలన (యం.ఫిల్. సిద్ధాంత వ్యాసం)



ప్రచురణ

**అనంత లక్ష్మీకాంత సాహితీ పీఠం**

హైదరాబాద్

# డాక్టర్ రేవూరి అనంతపద్మనాభరావు
# అనువాద రచనలు

సమగ్ర పరిశీలన

(ఎం.ఫిల్. సిద్ధాంత వ్యాసం)

**శ్రీ కట్టమంచి చంద్రశేఖర్,** ఎం.ఏ., బి.ఈడి.

ప్రాచ్య పరిశోధన సంస్థ

**శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం**

తిరుపతి.

పర్యవేక్షణ

**డా॥ సి.సి. వెంకటేశ్వర్లు**

అసోసియేట్ ప్రొఫెసర్

ప్రథమ ముద్రణ : 2013

హక్కులు : © రచయితవి

ముఖచిత్రం :

వెల : రూ. 80/-

ప్రచురణ : శ్రీ కె. చంద్రశేఖర్
తిరుపతి

ప్రతులకు :
- విశాలాంధ్ర ప్రచురణలు
- నవోదయ బుక్ హవుస్
  ఆర్య సమాజ్ ఎదురుగా, హైదరాబాద్.

డి.టి.పి. :
**టి. రాజేంద్రప్రసాద్**
సెల్: 9989890588

ముద్రణ :
**అక్షయ గ్రాఫిక్స్**
టి.ఆర్.టి. 304,
విద్యానగర్ కాలనీ, హైదరాబాద్.

# ఇందులో...


| | | | |
|---|---|---|---|
| 1. | డా॥ రేవూరి అనంతపద్మనాభరావు సాహిత్య జీవనం | ... | 4 |
| 2. | తెలుగులో అనువాద సాహిత్యం – పరిచయం | ... | 18 |
| 3. | డా॥ రేవూరి అనంతపద్మనాభరావు అనువాద సాహిత్యం – విశ్లేషణ | ... | 34 |
| 4. | డా॥ రేవూరి అనంతపద్మనాభరావు అనువాద విధానం | ... | 101 |

# కృతజ్ఞతాంజలి

డా॥ రేవూరి అనంత పద్మనాభరావు అనువాద రచనలు – సమగ్ర పరిశీలన అనే అంశంపై పరిశోధన చేయడానికి అనుమతించిన శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనా సంస్థ డైరెక్టర్ ఆచార్య వి. వెంకటరమణారెడ్డిగారికి,

నా పరిశోధనకు పర్యవేక్షకులుగా ఉండి, నన్ను భుజం తట్టి విశాల హృదయంతో ప్రోత్సహించి, సూచనలిచ్చి, ఆసక్తిని కల్గించి, మనోధైర్యాన్ని కలుగజేసి ముందుకు నడిపించిన డా॥ పి.సి. వెంకటేశ్వర్లుగారికి,

రచయిత డా॥ రేవూరి అనంతపద్మనాభరావు మృదుభాషణతో చిరునవ్వుతో పలకరిస్తూ, ప్రేమవాత్సల్యంతో అన్ని విధాలా సహాయ సహకారాలందించారు. విషయ సేకరణ సమయంలో నేను వారి యింటికి వెళ్లినపుడు ఆతిధ్యమిచ్చిన వారి శ్రీమతి శోభాదేవిగారికి,

పరిశోధనకు సహకరించిన ప్రాచ్య పరిశోధన సంస్థ ఆధ్యాపక బృందానికి, అధ్యాపకేతర బృందానికి, గ్రంథాలయ శాఖ తెలుగుశాఖ విభాగాధిపతి శ్రీ షణ్ముగం గారికి, ప్రాచ్య పరిశోధన సంస్థ గ్రంథాలయ సిబ్బందికి, నా మిత్ర బృందానికి కృతజ్ఞతలు.

నాకంటూ వ్యక్తిత్వాన్ని కల్పించి, పరిశోదనా స్థాయికి తెచ్చిన దైవసమానులు నా తల్లిదండ్రులు శ్రీమతి కె. పాపమ్మ, మునెయ్య దంపతుల పాదపద్మాలకు నమస్కరిస్తున్నాను. నా సహధర్మచారిణికి శ్రీమతి పి. సుజాత, మా అన్న డా॥ కె. జయశంకర్‌లకు కృతజ్ఞతలు.

నా సిద్ధాంత గ్రంథానికి పరీక్షాధికారిగా వ్యవహరించి కుప్పం, ద్రవిడ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ ఆచార్యులు బూదాటి వెంకటేశ్వర్లుగారికి శతాధి వందనాలు.

గ్రంథము ముద్రణకనుమతించిన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వారికి కృతజ్ఞతాంజలి. ప్రస్తుతం నేను డా॥ పి.సి. వెంకటేశ్వర్లుగారి పర్యవేక్షణలో డా॥ అనంత పద్మనాభరావు రచించిన జీవిత చరిత్రలపై పి. హెచ్‌డి కోసం పరిశోధన మొదలుపెట్టాను.

తిరుపతి,

తేది. : 15-05-2013 **(కె. చంద్రశేఖర్)**

# 1

# డా॥ రేవూరి అనంతపద్మనాభరావు సాహిత్య జీవనం

ఆధునిక తెలుగు సాహిత్యాన్ని కవిత్వం, కథ, నవల, విమర్శ, అనువాదం, వంటి ప్రక్రియలు సుసంపన్నం చేశాయి. ఆధునిక తెలుగు కవులు తమ తమ అభిరుచులకు అనుగుణంగా సాహిత్య ప్రక్రియలను ఎన్నుకొని తమదైన శైలిలో రచనలు చేశారు. వీరిలో సమాజాన్ని చైతన్యపరచిన వారు కొందరైతే తరువాత కవులకు మార్గదర్శకంగా నిలిచినవారు మరికొందరు. గురజాడ, రాయప్రోలు వంటివారు తెలుగు కవిత్వాన్ని ఆధునిక మార్గం వైపు మళ్ళిస్తూ శ్రీశ్రీ, దాశరథి, సినారె వంటి ప్రతిభావంతులైన రచయితలకు మార్గనిర్దేశనం చేశారు. అలాగే గురజాడ 'దిద్దుబాటు'తో ప్రారంభమైన కథానిక సాహిత్యాన్ని కాళీపట్నం రామారావు, రావిశాస్త్రి, మధురాంతకం రాజారాం వంటి రచయితలు సమర్థవంతంగా ముందుకు నడిపించారు. కందుకూరి వీరేశలింగం 'రాజశేఖర చరిత్ర'తో ప్రారంభమైన నవలా రచనా సాంప్రదాయాన్ని చలం, విశ్వనాథ, రంగనాయకమ్మ వంటివారు సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్ళారు. నన్నయ్య ప్రాచీన కాలంలో మహాభారత ఆంధ్రీకరణతో ప్రారంభమైన అనువాద రచన ఆధునిక కాలంలో కొత్త పుంతలు తొక్కింది. ఇంగ్లీషు నుండే కాకుండా, రష్యన్, జపనీస్, జర్మన్ వంటి భాషల నుండి కూడా సాహిత్యం తెలుగులోకి అనువదించబడింది. అలాగే భారతీయ భాషలైన బెంగాలీ, మరాఠీ, తమిళ, కన్నడ భాషల నుండి కూడా సాహిత్యం పుంఖానుపుంఖాలుగా తెలుగులోకి అనువదించబడింది.

ఆధునిక కాలంలో సమగ్ర స్వరూపాన్ని సంతరించుకొన్న విమర్శ కేవలం ప్రాచీన సాహిత్యానికి పరిమితం కాకుండా ఆధునిక కావ్యాలవైపు కూడా దృష్టి సారించడానికి ప్రాచీన కావ్యాలను ఆధునిక దృష్టితో పరిశీలించడానికి కట్టమంచి రామలింగారెడ్డి రాసిన 'కవిత్వ తత్వ విచారం' కొత్త మార్గాన్ని చూపింది. ఆధునిక విమర్శకులైన కొడవగంటి కుటుంబరావు, జి.వి. సుబ్రమణ్యం మొదలైన వారు విమర్శను సమగ్ర దృష్టితో అవలోకనం చేయడం ప్రారంభించారు.

ఆధునిక కాలంలో కొందరు సాహిత్యకారులు కవులుగా, కథారచయితలుగా, నవలాకారులుగా, విమర్శకులుగా, అనువాదకులుగా అన్ని ప్రక్రియలపైన పటు సంపాదించారు. శ్రీశ్రీ, కొడవగంటి, చలం, విశ్వనాథ వంటి ప్రముఖులు అన్ని ప్రక్రియల్లోను రచనా వ్యాసాంగాన్ని సాగించి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. అదే మార్గంలో నడచిన వ్యక్తిగా డా॥ అనంత పద్మనాభరావు మనకు కన్పిస్తారు. కవిగా, కథకుడిగా, నవలా రచయితగా, విమర్శకుడిగా, అవధానిగా, వక్తగా, పరిశోధకుడిగా, అనువాదకుడిగా, ఆంగ్ల సాహిత్య రచయితగా, బాల సాహిత్య సృష్టికర్తగా, పత్రికా రచయితగా, ప్రసార మాధ్యమ అధిపతిగా బహుముఖ ప్రాభవం కల వ్యక్తి డా॥ పద్మనాభరావు. ఆయన అనువాద సాహిత్యాన్ని పరిశీలించడానికి ముందు ఆయన సాహిత్య జీవనం ఎలా ఉందో తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ముందుగా ఆయన పుట్టుక, విద్య, ఉద్యోగం వంటి విషయాలను తెలుసుకొని తరువాత రచయితగా ఆయన సాగించిన జీవితాన్ని పరిశీలిద్దాం.

## 1.1. బాల్యం - విద్య :

డా॥ రేవూరి అనంత పద్మనాభరావు 1947 జనవరి, 29 రథసప్తమి పర్వదినాన నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం దగ్గరలోని చెన్నూరు గ్రామంలో పుట్టారు. ఈయన శ్రీమతి శారదాంబ, లక్ష్మీకాంతారావులకు ఏకైక సంతానం. పుట్టింది వ్యవసాయ కుటుంబమైనా తండ్రి సహకారంతో బాల్యంలోనే అనేక పురాణాలను అధ్యయనం చేశారు.

ఈయన చెన్నూరులోని ప్రాథమిక పాఠశాలలో తన ప్రాథమిక విద్యను పూర్తి చేశారు. ఆ తర్వాత నెల్లూరులోని వెంకటగిరి రాజా కళాశాల నుండి 1960-65 సం॥రాల మధ్య పి.యు.సి., బి.ఎ.లు పూర్తి చేశారు. తరువాత తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర

విశ్వవిద్యాలయంలో 1967 సం॥లో ఎం.ఏ.లో స్వర్ణపతకం సాధించారు. అదే విశ్వవిద్యాలయంలో డా॥ జాస్తి సూర్యనారాయణ పర్యవేక్షణలో 'కందుకూరి రుద్రకవి రచనలపై' పరిశోధనలు చేసి 1977లో డాక్టరేట్ పట్టా పొందారు. జర్నలిజంలోను పబ్లిక్ రిలేషన్‌లోను పి.జి. డిప్లొమో చేసి స్వర్ణ, రజత పతకాలను సాధించారు. జ్యోతిష శాస్త్రంలో పి.జి. డిప్లొమా 2000 సం॥లో పొందారు. ఆయన నిరంతర విద్యార్థి అనడానికి ఇది ఉదాహరణ.

## 1.2 ఉద్యోగం :

విద్య పూర్తయిన తర్వాత డా॥ పద్మనాభరావు అనేక రకాలైన ప్రభుత్వ ఉద్యోగాలు చేశారు. మొదట అధ్యాపక వృత్తిలో ప్రవేశించారు. 1967 నుంచి కందుకూరులోని ప్రభుత్వ కళాశాలలో తెలుగు ఉపన్యాసకులుగా 8 సం॥లు పని చేశారు. 1975 నుండి 1982 వరకు ఆకాశవాణి కడప-విజయవాడ కేంద్రాల్లో ప్రయోక్తగా ఉద్యోగం చేశారు. ప్రమోషన్ పొంది హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా 1982-1987 వరకు పని చేశారు. ఆ తరువాత ఢిల్లీలోని ఆకాశవాణి ఉద్యోగుల శిక్షణా సంస్థలో అధ్యాపకుడిగా బాధ్యతలను 1987 నుండి 1990 వరకు నిర్వహించారు. అనంతపురం ఆకాశవాణి కేంద్రంలో స్టేషన్ డైరెక్టర్‌గా 1990లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. కడపలోను, విజయవాడ, ఢిల్లీలలో ఆకాశవాణి కేంద్రాల్లో డైరెక్టర్‌గా పని చేసి 2005 ఫిబ్రవరిలో దూరదర్శన్ అడిషనల్ డైరెక్టర్ జనరల్‌గా ఢిల్లీలో పని చేసి పదవీ విరమణ చేశారు. ఆ తరువాత కూడా ఆయన సేవలను, ప్రతిభను గుర్తిస్తూ తి.తి.దే. వారు 2005-2010 వరకు శ్రీ వేంకటేశ్వర దృశ్య శ్రవణ విభాగంలోను, శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానెల్ నిర్వాహకునిగాను విధులు నిర్వర్తించారు. ఇలా ఆయన ఉద్యోగ జీవితంలో అంచెలంచలుగా ఎదిగారు. 2011-12లో నారాయణ ఐ.ఎ.ఎస్. ఆకాడమీ, హైదరాబాదు వ్యవస్థాపక ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు.

## 1.3 కవిత్వం :

డా॥ పద్మనాభరావు కవిత్వం రాయడం తన 15వ యేటనే ప్రారంభించారు. నెల్లూరులోని వి.ఆర్. కళాశాల మ్యాగజైన్‌లో ఆయన తొలి కవితా ఖండిక ప్రచురితమైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన కవితలు వివిధ పత్రికల్లోను, సంచికల్లోను,

ప్రచురింపబడుతూనే ఉన్నాయి. ఆయన కవిత్వాన్ని రెండు రకాలుగా వర్గీకరించుకోవచ్చు. అవి 1. వచన కవిత్వం, 2. పద్య కవిత్వం.

### 1.3.1. వచన కవిత్వం :

వీరు రాసిన 'అణుయుగంలో' అనే వచన కవిత్వాన్ని తొలి కవితగా చెప్పుకోవాలి. ఇది జమీన్ రైతు పత్రికలో ప్రచురితమైంది. ఈ కవితలో కొత్తగా పెళ్ళైయిన ఒక ఉద్యోగి సగటు జీవితం వర్ణించబడింది. ఆ తర్వాత 'భయం వేస్తోందా భారతీ!' అనే కవిత ఆంధ్రపత్రికలో అచ్చయింది. ఈ కవితలో పాఠ్యాంశంగా తెలుగుకు ప్రాచుర్యం రాకపోవడం ప్రస్తావించబడింది.

"ఏడుస్తా వెందుకు నిమిషం నిమిషం తెలుగని
మేం మళ్ళీ బళ్ళో కెళ్ళాలని
భవదీయుండెలా వ్రాయాలో
పొట్టలో చుక్క ఉందో లేదో
తెలియక చస్తున్నాం భారతీ!"[1] అని ముగిస్తారు.

అలాగే యం.ఏ. విద్యార్థిగా తరగతి గదిలో పాఠం వింటూ యథాలాపంగా రాసిన కవితే 'ఉద్గ్రంథం వ్రాయాలంటే' అనేది. ఈ కవిత నాటి దినపత్రికయైన ఆంధ్ర పత్రికలో 'అనంతం' అనే కలం పేరుతో ప్రచురించబడింది. ఈ పరంపరలో ఈయన రాసిన ఎన్నో కవితలు ఉగాది సంచికల్లోను, యోజన మాస పత్రికలోను దాదాపు 100 వరకు అచ్చయ్యాయి. ఇలా ప్రచురించబడ్డ వచన కవితలన్నింటినీ కలిపి 'భయం వేస్తోందా భారతీ!' అనే పేరుతో కవితా సంకలనాన్ని డా॥ పద్మనాభరావు 1987 సం॥ ప్రచురించారు. ఈ సంకలనాన్ని డా॥ సి. నారాయణరెడ్డి 29.1.1987న ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ సభకు ముగ్గురు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు హాజరు కావడం ఒక ప్రత్యేకత. ఈ సంకలనం తర్వాత కూడా ఎన్నో వచన కవితలు వివిధ పత్రికల్లో ప్రచురింపబడ్డాయి.

అనంత పద్మనాభరావు కేవలం చిన్న వచన కవితలే కాకుండా దీర్ఘకవితలు రాశాడు. ఆయన రాసిన దీర్ఘ కవితల్లో ప్రముఖమైంది 'ప్రణయిని'. ఒకానొక సాయంత్ర వేళ కవి చూసిన ఒక సుందరి రూపాన్ని కవితాత్మకంగా, ప్రణయభరితంగా, ప్రసన్న

1. భయం వేస్తోందా భారతి – కవిత! పుట : 1.

కలితార్థయుక్తితో అల్లిన కవిత ఇది.

**ఆమె కపోలాలపై చిరుకోపం అరుణోదయ రాగం**

**ఆమె కనుగొనల అరుణిమ ప్రణయ సూచకం**

**ప్రణయ కుపిత నేత్రాంచల రాగ విస్ఫులింగం**

**ప్రమాద సూచిక భయంకరాగ్ని పర్వతం**

**గోత్రస్ఖలనం ఏతత్ కోపకారణం**

**పవిత్ర ప్రణయానికి హద్దులు నిష్కారణం**

**విస్ఫారిత నేత్రద్వయి వర్షించిన మేఘం**

**విస్ఫులింగ సదృశక్రోధబడబానలం**[2]

ఈ గ్రంథానికి రచయిత తన అర్ధాంగి శోభాదేవి చేత ముందు మాటలు రాయించాడు. "మా వారు మంచివారు అనడం మామూలు ఆనవాయితీ! వారు సభల్లో చాలాసార్లు కవితలు చదవగా, అవధానాలు చేయగా విని సంతోషించిన వాళ్ళల్లో నేను ఉన్నాను. ప్రతి ఏటా ఒక పుస్తకం ప్రింటు చెయ్యించాలని ఒక ఉద్యమంగా 21 సంవత్సరాలుగా 21 పుస్తకాలు వేశారు".[3] (1987 వరకు)

### 1.3.2. పద్యకవిత్వం :

పద్మనాభరావుకు చిన్నతనం నుండే పద్యకవిత్వంపై మక్కువ ఎక్కువ. ఆయన బి.ఏ. చదివే రోజుల్లోనే ఆకాశవాణి విజయవాడ కేంద్ర 'సరస వినోదిని' కార్యక్రమంలో సమస్యా పూరణంలో పాల్గొన్నారు. అక్కడి నుంచి ఆయన పద్య రచన వ్యాసంగం ప్రారంభమైంది. వీరి పద్యకవిత్వం హాయిగా, మృదువుగా సాగిపోతుంది. 'కన్యకు నేడు కన్నులట కల్పక వల్లికి కన్న తల్లికిన్' అనే వీరి తొలి సమస్యాపూరణ ఆకాశవాణిలో 1962లో ప్రసారమైంది.

---

2. ప్రణయిని – కవిత. (భయం వేస్తోందా భారతి సంకలనం). పుట : 52

3. భయం వేస్తోందా భారతి – పీఠిక. ఆర్. శోభాదేవి

### 1.3.3. అవధానం :

పద్యకవిగా, వచనకవిగా అనుభవం గడించిన అనంత పద్మనాభరావు తన దృష్టి ఆశు కవిత్వమైన అవధానాల వైపు మళ్ళించి పట్టుదలతో అవధాన విద్య నేర్చుకొని కందుకూరు, విజయవాడ, నెల్లూరు కనిగిరి, వెంకటగిరి, తిరుపతి మొదలగు ఆంధ్ర ప్రాంతాల్లోనే కాకుండా బెంగుళూరు, మద్రాసు, న్యూఢిల్లీ వంటి ఆంధ్రేతర ప్రాంతాల్లో కూడా దాదాపు '50' అష్టావధానాలు నిర్వహించారు. అనంత పద్మనాభరావు సమస్యా పూరణాన్ని చక్కగా నిర్వహించేవారని తెలుస్తుంది. ఒకసారి నెల్లూరు అవధానంలో ఒక పృచ్ఛకుడు 'భరతుని జంపె రాఘవుడు భామినికై సురకోటి మెచ్చగన్' అనే సమస్యను పూరించమన్నాడు.

**చం॥ వరమునికోటి కెల్లరకు బాధలు గూర్చెడి రాక్షసాధమున్**
**దురమున ద్రుంచినాడు, మది తుష్టిని గూర్చె నహల్యభామకున్**
**కరుణ యొకింత లేదు సతిగాసిల జేసెడి నీచవృత్తి రం**
**భ-రతుని జంపె రాఘవుడు భామినికై సురకోటి మెచ్చగన్.**

అని పూరించాడు.[4]

ఇలాంటి సందర్భోచితమైన పూరణాలు చేయటమే కాకుండా డా॥ మేడసాని మోహన్, మాడ్గుల నాగఫణిశర్మ, గరికపాటి వంటి ప్రముఖుల సహస్రావధానాలలో కూడా రేవూరి వారు పృచ్ఛకులుగా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## 1.4. నవలలు :

అనంత పద్మనాభరావు కవిగా, అవధానిగా మాత్రమే కాకుండా, నవలా రచయితగా కూడా తెలుగు పాఠకులకు సుపరిచితుడే. ఈయన తొలినవల 'మారని నాణెం' 1973లో వచ్చింది. ఆ తర్వాత 'వక్రించిన సరళరేఖ', 'సంజ వెలుగు' వంటి నవలలు 1980 ప్రాంతంలో రాయబడ్డాయి. తెలుగు అధ్యాపకుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన రేవూరి వారు 'మారని నాణెం' నవలలో ప్రధాన పాత్రధారిగా తెలుగు అధ్యాపకుడైన గోపాలరావును తెరపైకి తెచ్చాడు. అమాయకత్వం, మంచితనం, ఆత్మాభిమానం గల

4. అనంత సాహితీమూర్తి! పి. లక్ష్మీకాంతశ్రేష్ఠి. పుట : 56.

గోపాలరావు అందరి దగ్గర మంచివాడు అనిపించుకున్నా సమాజం ముందు చెల్లుబాటు కాకపోవడం ఈ నవల ఇతివృత్తం. అందుకే ఈ నవలకు రచయిత 'మారని నాణెం' అని పేరు పెట్టాడు. రామ్మోహన్ అనే విద్యార్థి కథను ప్రధాన ఇతివృత్తంగా తీసుకొని రావు రచించిన నవల 'వక్రించిన సరళరేఖ'. ఎన్నో ఆశలతో చదువుకొని ఉద్యోగం చేయాలనుకొన్న రామ్మోహన్ జీవితం ఎలా మారిందో 'వక్రించిన సరళరేఖ' ద్వారా రచయిత మన ముందుంచాడు. పద్మనాభరావు రచించిన మరొక నవల 'సంజ వెలుగు'. సంజ వెలుగులో ప్రధాన పాత్రధారి రామిరెడ్డి. గ్రామ పంచాయితీలోని గొడవలు, కక్షలు, కార్పణ్యాలు ఈ నవలలో సహజసిద్ధంగా చిత్రించబడ్డాయి. బిడ్డలులేని రామిరెడ్డికి ఓ అనాథ బిడ్డ శివాలయంలో సంజ వెలుగులాగా దొరకడంతో నవల ముగుస్తుంది.

ఈ విధంగా రేవూరి వారి నవలలు సమకాలీన సమాజంలోని ఇతివృత్తాలను స్పృశిస్తూ సాగాయి.[5] ఈ నవలలపై శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుండి శ్రీ టి. శ్యాంప్రసాద్ యం.ఫిల్. పట్టా పుచ్చుకొన్నారు. (1992).

## 1.5. కథలు :

పద్మనాభరావు కథలు వివిధ పత్రికలలో అచ్చయ్యాయి. తొలుతగా జమీన్ రైతులో కథానిక ప్రచురించారు. ఆంధ్రపత్రిక సచిత్ర వార పత్రికలో 'విధి నిర్వహణ' అనే కథానికను 1971లో ప్రచురించారు. ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి వారపత్రికలలో కథలు ప్రచురించారు.

అయితే కథలు రాయడంలో ప్రత్యేక శ్రద్ధ చూపలేదు. 2011లో నవ్యవార పత్రిక వారి కథానికల పోటీలో వీరి 'అష్టోత్తరశతం' ఎంపికై 2012 నవంబరులో ప్రచురితమైంది. వీరి కథలు – కథాకమామిషు – అనే గ్రంథ రూపంలో వచ్చింది.

## 1.6. పరిశోధనలు :

అనంత పద్మనాభరావు ఉత్తమ పరిశోధకుడు. ఆయన శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని తెలుగు అధ్యయనశాఖలో ఆచార్య జాస్తి సూర్యనారాయణ పర్యవేక్షణలో కందుకూరి రుద్రకవి రచనలపై పరిశోధన చేశారు. ఆ పరిశోధనకుగాను 1977లో డాక్టరేట్ పట్టా వచ్చింది. అదే విధంగా వీరు రాసిన మరో విమర్శనాత్మక

5. అనంత పద్మనాభరావు నవలా సాహిత్య పరిశీలన; టి. శ్యాంప్రసాద్. పుట : 15-3.

పరిశోధన గ్రంథం 'ప్రకృతి కాంత' తెలుగు సాహిత్యంలో నన్నయ నుండి నవీనయుగం వరకు వివిధ కవులు రాసిన గ్రంథాల్లోని ప్రకృతి వర్ణనలను క్రోడీకరించిన గ్రంథం. ఈ గ్రంథాన్ని ప్రచురించారు. ఈ గ్రంథం విశ్లేషణాత్మక శైలిలో వివిధ ప్రాచీన కవుల ప్రకృతి వర్ణనలను వివరించింది. తెలుగులో వచ్చిన గ్రంథాల్లో ప్రకృతి వర్ణనలపై వెలువడ్డ ప్రామాణికమైన గ్రంథమిది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు పోటీ నిర్వహిస్తే ఆ పోటీకి ఎంట్రీగా ఈ రచనను 2 సం॥ల పరిశోధనతో పూర్తి చేసినట్లు డా॥ అనంత పద్మనాభరావు వివరించారు.

## 1.7. పరిష్కరణ :

రేవూరి వారి పరిశోధన కందుకూరి రుద్రకవిపై జరగడం వల్ల ఆయనకు రుద్రకవి రచించిన రచనలను పరిష్కరించాలనే ఆలోచన కల్గింది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారి సహాయంతో కందుకూరి రుద్రకవి రాసిన 'నిరంకశోపాఖ్యానం' పరిష్కరించాడు. రుద్రకవి రచించిన 'సుగ్రీవ విజయం' అనే యక్షగానాన్ని అంతకుముందు వేటూరి ప్రభాకరశాస్త్రి పరిష్కరించినప్పటికీ అది లభించక పోవడంతో రేవూరి వారు మళ్ళీ ఆ గ్రంథాన్ని పరిష్కరించి ప్రకటించారు. అందులో రుద్రకవి రాసిన 'జనార్ధనాష్టకాన్ని' కూడా పరిష్కరించి ప్రకటించాడు. అదే విధంగా వ్యాసుడు రాసినట్లు కొందరు పండితులు చెబుతున్న 'మాల్యాద్రి స్థలపురాణం', 'మాల్యాద్రి వైభవం' పేరుతో తాళపత్రాల నుండి పరిష్కరించారు.

## 1.8. జీవిత చరిత్రలు :

రావు సరళమైన వ్యవహారిక భాషలో కొందరి ప్రముఖుల జీవిత చరిత్రలను కూడా సంక్షిప్తంగా ప్రచురించారు. 1971లో వి.వి. గిరి రాష్ట్రపతిగా ఎన్నికైనపుడు కొన్ని వివాదాలు చెలరేగాయి. ఆ సందర్భంలో తెలుగువాడైన వి.వి. గిరి జీవిత చరిత్రను రాసి ప్రచురించారు. అదే విధంగా ఆంధ్రదేశ రాజకీయ చరిత్రలో నిరాడంబరుడుగా పేరు పొందిన టంగుటూరి ప్రకాశం పంతులు జీవిత చరిత్రను 'మన ప్రకాశం' అనే పేరుతో రాశారు. ఈ పుస్తకంలోనే 'ప్రకాశోదాహరణం' పేరుతో ఒక ఉదాహరణ కావ్యాన్ని రాసి దానితో పొందుపరిచారు. అలాగే 'రాయలసీమ రత్నాలు' అనే గ్రంథంలో రాయలసీమ ప్రాంతానికి చెందిన 23 మంది నాయకుల జీవిత విశేషాలను వివరించాడు. దీనిలో

డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్, కట్టమంచి రామలింగారెడ్డి, గాడిచర్ల హరి సర్వోత్తమరావు, పప్పూరి రామాచార్యులు, గుత్తి కేశవపిళ్ళై, కల్లూరి సుబ్బారావు, మాడభూషి అనంతశయనం అయ్యంగార్, దామోదరం సంజీవయ్య, కడప కోటిరెడ్డి, పైడి లక్ష్మయ్య, ధర్మవరం రామకృష్ణాచార్యులు, బళ్ళారి రాఘవ, డా॥ పుట్టపర్తి నారాయణాచార్యులు, శంకరంబాడి సుందరాచారి, గడియారం వెంకటశేషశాస్త్రి, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, జిడ్డు కృష్ణమూర్తి, విద్వాన్ విశ్వం, బి.యన్.రెడ్డి, చిత్తూరు వి. నాగయ్య, రొద్దం హనుమంతరావు, కె.వి. రెడ్డి, పెండేకంటి వెంకట సుబ్బయ్యగార్ల జీవిత విశేషాలు చోటు చేసుకున్నాయి. ఆంధ్ర కేసరి, శంకరంబాడి సుందరాచారి – వీరి ఇతర జీవిత చరిత్రలు.

## 1.9. వ్యాస సంకలనాలు :

రేవూరి వారు తనకు ఆకాశవాణితో ఉన్న అనుబంధాన్ని, అనుభవాన్ని క్రోడీకరించి 50 సం॥లుగా ఆకాశవాణిలో పని చేసిన ప్రముఖుల జీవిత విశేషాలను వివరిస్తూ 'ప్రసార ప్రముఖులు' అనే గ్రంథం ప్రచురించారు. అలాగే 'ఆకాశవాణి తీరుతెన్నులు' అనే గ్రంథంలో ఆకాశవాణికి సంబంధించిన అనేక విశేషాలను వివిధ వ్యాసాల రూపంలో వివరించి ప్రచురించారు. 'ఢిల్లీ ఆంధ్ర ప్రముఖులు' అనే గ్రంథంలో ప్రముఖులైన '350' మంది తెలుగువారి జీవిత విశేషాలను ముద్రించారు. ఈ క్రమంలో వచ్చినవే 'మణిదీపాలు' వంటి గ్రంథాలు. ప్రసార రథసారథులు, ప్రసార మాధ్యమాలలో తెలుగు – ఇతర రచనలు.

## 1.10. వ్యాసాలు :

రేవూరి వారు 1966 నుండి 2012 వరకు దాదాపు 400 వ్యాసాలు రాశారు. వీటిలో కొన్ని పరిశోధనాత్మకమైనవి కాగా, మరి కొన్ని విశ్లేషణాత్మకమైనవి. వీరి వ్యాసాలు భారతి, సాహితి, ఆంధ్ర సారస్వత పరిషత్ పత్రిక, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రదేశ్, వైశ్యప్రబోధిని వంటి పత్రికల్లో ప్రచురితమయ్యాయి. విశేష సంచికలకు వందకు పైగా వ్యాసాలు వ్రాశారు.

## 1.11. ప్రసంగాలు :

డా॥ రావుగారు మంచివక్త. ఆంధ్రదేశంలోని అనేక ప్రాంతాల్లో జరిగిన సాహిత్య సాంస్కృతికసభల్లో పాల్గొని చక్కని విషయాలతో ప్రసంగించి అనేక మంది ప్రశంసలు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1886**

* * *